بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡم    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ

సంపుటి 1 | సంచిక 13

వార్షిక చందా 300/-రూ॥

వార పత్రిక
బదర్
ఖాదియాన్
The Weekly
BADAR
Qadian
TELUGU

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్
ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

www.akhbarbadrqadian.in

25 షాబాన్ 1437 హి.ఖ, 2 ఎహ్సాన్ 1395, హి.శ, 2 జూన్ 2016

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మువినీన్ అయ్యదహు తాలా బినస్రిహిల్ అజీజ్ అల్లాహ్ తాలా దయతో క్షేమంగానే యున్నారు. అల్‌హందులిల్లాహ్.

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ ఆయురారోగ్యము, ఉన్నత ఆశయాల సాధన, ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు కొనసాగించ గలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచు సహాయ, సహకారాము అందించుగాక! (ఆమీన్)

**రమజాన్ మాసము హృదయ ప్రకాశపు మాసము. ఇందులో సత్యస్వప్నములందును. నమాజ్ ఆత్మను పరిశుద్ధము చేయును, ఉపవాసము హృదయమును ప్రకాశింపజేయును. ఆత్మ పరిశుద్ధత అనగా శిగ్గుమాలిన విషయముల నుండి దూరముండుట. హృదయ ప్రకాశమనగా సత్యస్వప్నముల ద్వారము అతని కొరకు తెరువబడి దేవున్ని దర్శించుట.**

**ఉపదేశములు : హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం**

## దర్సుల్ ఖుర్ఆన్

یٰۤاَیُّہَا الَّذِیۡنَ اٰمَنُوۡا کُتِبَ عَلَیۡکُمُ الصِّیَامُ کَمَا کُتِبَ عَلَی الَّذِیۡنَ مِنۡ قَبۡلِکُمۡ لَعَلَّکُمۡ تَتَّقُوۡنَ ۝ اَیَّامًا مَّعۡدُوۡدٰتٍ ؕ فَمَنۡ کَانَ مِنۡکُمۡ مَّرِیۡضًا اَوۡ عَلٰی سَفَرٍ فَعِدَّۃٌ مِّنۡ اَیَّامٍ اُخَرَ ؕ وَعَلَی الَّذِیۡنَ یُطِیۡقُوۡنَہٗ فِدۡیَۃٌ طَعَامُ مِسۡکِیۡنٍ ؕ فَمَنۡ تَطَوَّعَ خَیۡرًا فَہُوَ خَیۡرٌ لَّہٗ ؕ وَاَنۡ تَصُوۡمُوۡا خَیۡرٌ لَّکُمۡ اِنۡ کُنۡتُمۡ تَعۡلَمُوۡنَ ۝

**అనువాదము:–** " మానవులకు హితోపపేశంగా సృష్టమైన నిరూపణలతో ఖుర్ఆన్ రమజాన్ మాసంలో అవతరింపబడినది. అనారోగ్యముగా ఉన్నను, ప్రయాణం నందున్నను, ఈ మాసము నందు ఉపవవాస నియమము పాటించని వారు ఇతర రోజులలో పాటించి నియమిత ఉపవాస నిష్ఠను నిర్వర్తించ వలసి యుండును. మీకు ఈ సౌకర్యము కల్గించుట అల్లాహ్ ఉద్దేశము, ( మీకు కష్టము కల్గించుట కాదు). ( ఈ సౌకర్యమును వినియోగించుకొని) ఉపవాస నియమమును నిర్వర్తించి అల్లాహ్ మహిమను కొనియాడుము. అతని ఉపదేశము పాటించుము. అతనికి కృతజ్ఞుడవై యుండుము.

నన్ను గూర్చి నా దాసులు నిన్ను అడిగినప్పుడు (నీ విట్లనుము). నేను (మీ) సమీపమునందే యున్నాను, నేను ఆరాధకుని ప్రార్ధనను స్వీకరింతును. (ప్రార్నలు చేయు) వారు సన్మార్గమును అవలంభించుటకు సావధానులై నా ఆదేశములను వినవలయును. నా యందు విశ్వాసం ఉంచవలెయును.

## దర్సుల్ హదీస్

"مَنۡ اَفۡطَرَ یَوۡمًا مِنۡ شَہۡرِ رَمَضَانَ مِنۡ غَیۡرِ رُخۡصَۃٍ وَلَا مَرَضٍ فَلَا یَقۡضِیۡہِ صِیَامُ الدَّھۡرِ کُلِّہٖ وَلَوۡ صَامَ الدَّھۡرَ۔" (مسند دارمی باب مَنۡ اَفۡطَرَ یَوۡمًا مِنۡ رَمَضَانَ مُتَعَمِّدًا)

– ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ విధముగా తెల్పిరి, ఏవ్యక్తి అయిన ఎలాంటి కారణం లేకుండా ఒక్క ఉపవాసమును వదిలినను, ఆ వ్యక్తి తరువాత రోజులలో జీవితమంతయు ఉపవాస దీక్షను కొనసాగించినను దాని పరిహారం చెల్లించలేడు. మరియు ఆ పొరపాటుకు ప్రాయాశ్చిత్తం కూడా పొందలేడు.

## హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ప్రవచనములు

"షహర్ రమ్‌జానల్లజీ ఉన్‌జిలా ఫీహిల్ ఖుర్ఆన్" ( బఖర: 186) ద్వారా రమజాన్ గొప్పదనము తెలియుచున్నది. సూఫీలు ఈ విధముగా వ్రాసిరి; ఈ మాసము హృదయకాంతులీనుటకు అనుకూలమైన మాసము. అసంఖ్యాకముగా ఈ మాసములో దైవ ప్రేరణలు కలుగుతాయి. నమాజ్ ఆత్మశుద్దిని గావించుతుంది. ఉపవాసము హృదయాన్ని ప్రతి బింబింప జేస్తుంది. ఆత్మ శుద్ది అనగా నీచమైన కోరికల నుండి విముక్తి పొందడం. హృదయ ప్రతి బింబం అనగా దైవ ప్రసన్నత కొరకు ఐవ ప్రేరణ ద్వారాలు తెరుచుకోవడం. అందుకే "ఉన్‌జిలా ఫీహిల్ ఖుర్ఆన్" లో ఈ విషయం దాగి యున్నది. ఉపవాసములకు అధికమైన ప్రతి ఫలం ఉన్నదనుటలో ఎలాంటి అనుమానాలకు చోటు లేదు. కాని వ్యాదులు, అవసారాలు మానవున్ని ఈ అదృష్టం నుండి వైదొలగింపజేస్తాయి.......ఒకమారు ఈ (ఫిదియా) పరిహారంను ఎందుకు నిర్ణయించారు అనే ఆలోచన నాలో కల్గిని. ఆలోచించగా అవకాశం పొందడం కోసమేనని తెలిసినది. తద్వారా ఉపవాసపు అవకాశం లభించుతుంది. దేవుని అస్థిత్వమే మనకు అవకాశం కల్పించుతుంది. కావున ప్రతీది అల్లాహ్‌నే వేడుకోవలయును. అల్లాహ్ తాలా సర్వ శక్తి వంతుడు. అతడు కోరినచో ఒక అనారోగ్యునికి కూడా ఉపవాస శక్తి ప్రసాధించును. పరిహారము యొక్క ముఖ్యోద్దేశము (ఉపవాసపు) శక్తిని పొందడం. ఇది కేవలం అల్లాహ్ తాలా అనుగ్రహం వలనే లభించును. కావున నా విధానం ఏమిటనగా, ఓ దైవమా! నీ శుభములతో కూడిన మాసము ఇది. నేను దీని (ఈ మాసము) నుండి వైదొలగగలను, వచ్చే సంవత్సరము వరకు నేను సజీవంగా ఉందునో, లేదో తెలియదు. లేదా మిగిలిన ఉపవాసాలనైన పూర్తి చేస్తానో లేదో తెలియదు. కావున నాకు ఈ అవకాశమును స్వినియోగ పర్చుకొనే శక్తిని ఇవ్వమని పదే పదే అభ్యర్దించినచో అట్టి వారికి అల్లాహ్ తాలా శక్తిని ప్రసాదిస్తాడని నా విశ్వాసం.

ఒకవేళ అల్లాహ్ తాలా కోరొనచో ఇతర జాతుల వలే ఈ (ముస్లిం) జాతికి కూడ ఇలాంటి నిర్భంధము లు విధించేవాడు కాదు. కాని అతడు ఈ నిర్భంధములను ప్రయోజనం చేకూర్చుడం కొరకే విధించెను. నా దృష్ఠిలో సరైన పద్దతి ఏమనగా ఎప్పుడైతే మానవుడు నిజాయితి, పరిపూర్ణత, అన్యోన్యతతో కూడిన ఈ మాసము నుండి నన్ను దురదృష్ఠ వంతుడిని చేయకని దైవ సన్నిదిలో ప్రాధేయపడుతాడో అప్పుడు అల్లాహ్ తాలా అతనిని దురదృష్ఠ వంతున్ని కానివ్వడు. ఒకవేళ ఈ స్థితిలో మానవుడు రమజాన్ మాసములో అనారోగ్యమునకు గురి అయినను అతడి అనారోగ్యము అతడి పట్ల కారుణ్యమే అవుతుంది. ఎందుకనగా, ప్రతి పని యొక్క ఫలితం సంకల్పం పైనే ఆదారపడి యుండును. విశ్వాసులకు కావలసినది ఏమనగా వారు తమ అస్థిత్వం ద్వారా తమకు తామే దైవ మార్గములో సాహసవంతులుగా నిరూపించుకోవలెను. ఉపవాసాలు కోల్పొయిన వ్యక్తి హృదయంలో ఒకవేళ నేను అరోగ్యముగా ఉన్నట్లయితే ఉపవాస దీక్షను పాటించేవాడిననే హృదయ ఘోష, సంకల్పం ఉండి, అతని హృదయం ఉపవాసాల కొరకు తల్లడిల్లినచోఅట్టి వారి కొరకు దేవదూతలు ఉపవాస దీక్షలు కొనసాగించెదరు. అతని ఆవేధన మోసపూరితం కానిచో అల్లాహ్ తాలా అతనిని పుణ్యార్జితం నుండి దూరం చేయడు.

ఇది చాలా సున్నితమైన అంశం. ఒకవేళ ఏ వ్యక్తికైన (తన మనసు అలసత్వం వలన) ఉపవాసములు భారమైనచో, అంతేగాకుండా అతను తన ఆలోచనలలో నేను అనారోగ్యిడిని, మధ్యాహ్నపు భోజనం చేయకున్నచో నా శరీరం పరి పరి రోగాలకు నిలయమగును, ఇలా జరుగును, అలా జరుగును, అని ఊహించుకున్నచో దైవ బహుమతులను తమపై భారంగా భావించుకొనినవ్యక్తులు ఆ పుణ్యార్జితంను ఎలా పొందగలరు?. ఎవరి హృదయమైతే రమజాన్ మాసము కొరకు వేచి యుండునో, రమజాన్ వచ్చినచో నేను ఉపవాస దీక్షలను పాలించెదను అని సంతోషంలో నిండి యుండునో, అట్టి వాడు అకశ్మికంగా అనారోగ్యమునకు గురి అయ్యి ఉపవాసాలను పాటించకున్నను, అతడు ఆకాశంపై (దైవ దృష్ఠిలో) ఉపవాస దీక్ష బూనిన వారితో సమానమగుదురు. ఈ ప్రపంచములో చాలా వరకు సాకులు చెప్పేవారే ఉన్నారు. ఏ విధముగానైతే ప్రపంచ జనులను మోసము చేయుచున్నారో అదే విధముగా అల్లాహ్ తాలాను కూడ మోసం చేయవచ్చునని వారు భావించుచున్నారు. సాకులు చెప్పేవారు వారి అస్థిత్వం ద్వార స్వయంగా తామే సమస్యలను కొనితెచ్చుకుందురు. అంతేగాకా కారణాలను జోడించుచు వారి సమస్యలు సరైనవిగా భావించెదరు. కాని దైవ దృష్ఠిలో అవి సరైనవి కావు. కారణాల ఘట్టము చాలా విశాలమైనది. మానవుడు తలచినచో ఏదో ఒక కారణంను చూపించుచు జీవితమంతయు కూర్చొని నమాజ్ చేయవచ్చును. మరియు రమజాన్ ఉపవాసాలను కూడ పాటించకపోవచ్చును. కాని అల్లాహ్ సత్యవంతుల, పరిపూర్ణ స్వభావం గల వారి సంకల్పం, వారి ఉద్దేశములను తెలుసుకోగలడు. అతని హృదయంలో తపన ఉన్నదని అల్లాహ్‌కు తెలియును. అల్లాహ్ కూడ అతనికి పుణ్యఫలములను అధికముగా అందించును. ఎందుకనగా హృదయ వేదన అతి విలువైన వస్తువు.

(మల్ఫూజాత్ సంపుటి 2, పుట 561-564)

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

**సంపాదకీయం :-**

(19.6.2015 నాటి హుజూర్ గారి జుమా ప్రసంగం రంజాన్‌ను గూర్చి) - (2 భాగం)

మన దేవుడు ఇంతటి ప్రియమైన దేవుడు అయినప్పుడు ఏ త్యాగము చేసినను మనము అతని వద్దకు వెళ్లవలసిన అవసరం ఉన్నది. అతని దాసులం కావలసిన అవసరం ఉన్నది. ఈ పవిత్ర మాసములో లోపాలను కప్పిపుచ్చు, తప్పులను క్షమించు అల్లాహ్ తాలా వైపు పరుగెత్తవలసిన అవసరం ఉన్నది. అతని ముందు మోకరిల్లుటకు పూర్తి కృషి చేయవలసిన అవసరమున్నది. షైతాన్ ప్రతి కోణములో నిలిచి మనలను బంధించు ప్రయత్నంలో యున్నాడు. కావున అతన్ని ఎదురిస్తూ, అల్లాహ్ తాలా ఆశ్రయాన్ని పొందుతూ, వాని దాడి నుండి సురక్షితంగా ఉంటూ వానిని విఫలం చేయాలి. అప్పుడే మనము రమజాన్‌తో నిజమైన ప్రయోజనాన్ని పొందగలము. నేను తెలిపినట్లు ఇందులోనే మన స్వప్రయేజనాలు మరియు జమాఅత్ ప్రయేజనాలు కలవు. జమాఅత్ అభ్యున్నత, సంస్కరణ, వైపే భక్తి మరియు సత్కార్యాములే జమాఅత్ అభివృద్ధికి మూలము. అల్లాహ్ తాలా సామిప్యాన్ని ఎంతగా మనము పొందగలిగితే అంతగానే అతని అనుగ్రహములను పొందతూ జమాఅత్ అభివృద్ధిలో భాగస్వాములము కాగలము.

నా అభివృద్ధి, విజయాలు దుఆల ద్వారానే కలుగునని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెల్పినారని మనకు తెలుసు. కావున ఈ దుఆల రోజులలో పూర్తి ప్రయోజనాన్ని పోందుతూ అల్లాహ్ తాలా ముందు జమాఅత్ అభివృద్ధికై అత్యధికంగా మోకరిల్లాలి. మనము మన దుఆలను తమ వరకే, లేదా మన బంధువుల వరకే పరిమితం చేయకుండా విశాల దృక్పథంతో చేయవలసిన అవసరం ఉన్నది. అప్పుడే మనము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం జమాఅత్‌లో చేరిన హక్కును నేర వేర్చగలము. మరియు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం జమాఅత్‌లో చేరు భాగ్యాన్ని ప్రసాదించి, అల్లాహ్ తాలా మన పై చేసిన ఉపకారానికి కృతజ్ఞత తెలిపిన వారమగుతాము. జమాఅత్‌లో చేరగానే బైఅత్ చేయగానే మన బాధ్యత తీరిపోలేదు. అహ్మదీ అగుట మాత్రమే సరిపోదు. జమాత్‌లో చేరుట ద్వారా అల్లాహ్ తాలా మనపై ఒక గొప్ప బాధ్యతను మోపినాడు. అదేమనగా! హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం దుఆల వైపు మన దృష్టిని మరల్చి, తద్వారానే మనము జమాత్ ప్రగతిలో సహాయకులం కాగలము. మనము బలహీనులలము, నిస్సహాయులలము, మన తప్పిదాలను, అసమర్థతలను ఒప్పుకొంటున్నాము. అయినను అల్లాహ్ తాలా మనపై ఒక మహోన్నతమైన బాధ్యత మెపినాడు అది అల్లాహ్ అనుగ్రహం లేనిదే సాధ్యము కాదు. కావున మనము దుఆల పట్ల చాలా శ్రద్ధ చూపాలి.

హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు తాలా అన్‌హు ఇదే అంశాన్ని గూర్చి మరొక చోట చాలా గొప్పగా తెల్పిరి. ఒక వేళ వాస్తవంగానే బలహీనులలము, నిస్సహాయులలము అయినచో మరియు మనకు అప్పగించబడిన కార్యము కూడా అత్యంత ముఖ్యమైనది, కష్టమైనది అయినచో సమస్య ఏమిటనగా అటువంటి కార్యాన్ని మనము ఎలా పూర్తి చేయగలము. ఒకవైపు ఆ కార్యము కూడా పరిపూర్ణతకై చాలా శక్తిని కోరుకుంటున్నది మరో వైపు మనం బలహీనులం, నిస్సహాయులుగా యున్నాము. కావున మనము ఈ రెండు విషయాలలో ఒక దానిని అంగీకరించవలసి వస్తుంది. లేదా మన రెండు ప్రకటనలలో ఒకటి తప్పని అంగీకరించవలసి వచ్చును. లేదా మనము బలహీనులలము అనే ప్రకటన అవాస్తవగును మనము అంతటి వినయులము కాదు లేదా మనకు అప్పగించబడిన కార్యము కష్టమైనదను ప్రకటన అవాస్తవమగును లేదా ఇవి రెండూ సరియైనవే అయినచో అల్లాహ్ తాలా మన కృషియే కాకుండా మరి ఏదైనా విధానాన్ని నెలకొల్పినాడని అంగీకరించవలసి వచ్చును.

ఇవి అల్లాహ్ వాక్కులు. మనకు అప్పగించబడిన కార్యము ఖచ్చితంగా పూర్తి అగునని వాగ్దానం కలదు. మరియు అల్లాహ్ తాలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను పంపిన లక్ష్యము నెరవేరవలెను, ఖచ్చితంగా నెరవేర్చును. ఇస్లాం అహ్మదియ్యత్ ప్రపంచంముపై విజయం సాధించునని అనుటలో నాకు ఎలాంటి సందేహం లేదు. కావున దానిని పొందుటకు అల్లాహ్ తాలా మనకు దుఆలు చేయుటను నేర్పినాడు. ఆ దుఆ ఏమనగా! ఓ అల్లాహ్ మా కృషియే లక్ష్యమును నేరవేర్చదు. మేము బలహీనులలము. నిస్సహాయులలము. కార్యము చాలా గొప్పది. కేవలం మా కృషియే దానిని పూర్తి చేయలేదు. అయితే నీ ఆజ్ఞ ప్రకారం మేము ఏ త్యాగానికైనా సిద్ధంగా ఉన్నాము. ఆ కార్యములు సాధ్యమగుటకే నీ అనుగ్రహం ద్వారా రహస్య మార్గాలను బహిర్గతం చేసి ఏ లక్ష్యముకైతె నీవు వాటిని నియమించినావో అందుకు మాకు సహాయంగా నిలుపుము వాస్తంగా మనకు అల్లాహ్ తాలా భౌతిక విధానాన్ని తెల్పినాడు కాని ప్రపంచాన్ని జయించు విధానం మరొకటి కలదు. కాని ఈ విజయాలను పొందేందుకు మన హృదయంలో ఒక కలత, చింత ఖచ్చితంగా ఉండాలి. ఆ కలత మన హృదయాలలో నుండి వ్యక్తం కావాలి.

హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం బదర్ యుద్ధములో రాళ్ళను విసిరిన ఉదాహరణనే హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు తాలా అన్‌హు ఉదాహరించినారు. దీనినే అల్లాహ్ తాలా ఇట్లు తెలిపెను مَا رَمَيْتَ إِذْ رَمَيْتَ وَلَٰكِنَّ اللَّهَ رَمَىٰ (అధ్యాయము అల్ అన్ఫాల్ : సూక్తి: 18) నీవు రాళ్ళు విసిరినది నీవు కాదు. వాస్తంగా అల్లాహ్ తాలా రాళ్ళను విసిరినాడు. నీవు విసిరిన రాళ్ళు కొద్ది దూరంలోనే పడ్డాయి. కాని అల్లాహ్ తాలా ఇట్లు తెలిపెను ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చేయి ఎత్తి రాళ్ళు విసరగానే మేము సుడిగాలుల్ని పంపినందువల్ల అది కోట్ల కొద్ది, మిలియన్ల కొద్ది అవిశ్వాసులు కళ్ళలో కుమ్మరించింది. ఫలితంగా వారు చూడలేక పోయిరి, దాడి చేయలేక పోయిరి. వాస్తవంగా ఆ పిడికిలి రాళ్ళలోనే అల్లాహ్ ప్రకృతి శక్తి కలదు. కావున మన పరిస్థితి బదర్ యుద్ధములో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం విసిరిన పిడికెడు రాళ్ళ వంటిదే. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం విసిరిన రాళ్ళే అవిశ్వాసులను గ్రుడ్డి వారిగా చేయలేదు. కాని అల్లాహ్ తాలా సుడిగాలి రూపంలో విసిరిన రాళ్ళు వారిని గ్రుడ్డి వారిగా చేశాయి.

కావున మన కంటే గొప్ప శక్తి ఏదో ఈ ఘన కార్యాన్ని చేస్తున్నదని. దీనికి ఉత్తమ ఫలితాన్నిస్తుందని మనం అంగీకరించాలి. ఈ ఉత్తమ ఫలితానికై, ఇస్లాంను ఇతర ధర్మాల పై విజేతగా నిలుపుటకై మరో రకమైన సాధనాలు సృష్టించబడ్డాయని మనం అంగీకరించాలి. ప్రపంచముపై ఇస్లాంను జయింపచేయు ప్రాకరణము, ఆయుధము ఏమనగా! అల్లాహ్ తాలా అనుగ్రహన్ని ఆకర్షించుకొను సాధనాలు దుఆలు. ఇవి అల్లాహ్ తాలా అనుగ్రహం తోనే అసాధ్యమైన కార్యాలను కూడ సుసాధ్యం చేస్తాయి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెలిపినట్లు ! ఈ సాధనమే ప్రపంచమంతయు జయింప చేస్తుంది.

అల్లాహ్ తాలా ఈ దుఆల రోజులను మనకై సమకూర్చినాడు. అతను ఇస్లాం, అహ్మదియ్యత్ విజయానికి త్వరగా అవకాశాలను సమకూర్చమని నిరంతరం దుఆలు చేయాలన్న విషయాన్ని విస్మరించ కూడదు. మనము ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పిడికెడు రాళ్ళము కావాలి. అల్లాహ్ తాలా వాటి సహాయానికై కోట్ల కొలది రాళ్లను విసిరి అవిశ్వాసులను ఓడించినాడు. అల్లాహ్ తాలా మన బలహీనతలను దూరం చేసి, మన తప్పిదాలను, అలసత్వాన్ని దాచి పెట్టి కేవలం తన అనుగ్రహంతోనే మన లక్ష్యాన్ని చేరుకొను సామాగ్రిని సృష్టించు గాకా! మన బలహీనత, అలసత్వం వల్ల అల్లాహ్ తాలా ఘనత మరుగున పడరాదు. మన అలసత్వం ఇతరులను ఆనందపెట్టునదై ఉండరాదు. అల్లాహ్ తాలా స్వయంగా తన అనుగ్రహం ఘనత గౌరవ ప్రదర్శనకై మన బలహీన హస్తాలకు శక్తినిచ్చు గాక!

(మాఖూజ్ అజ్ ఖుత్బాతె మహ్మూద్ - సంపుటి 18 పుట 509-11)

కావున దుఆల వైపు మనము అధిక శ్రద్ధ వహించవలసిన అవసరమున్నది. మనము బలహీనులలము, శక్తిహీనులలము, కాని పని అధికముగా ఉన్నది. ఈ రోజులలో చాలా ఎక్కువ దుఆలు చేయవలెను. తమ కొరకు కూడా, ఒకరు మరొకరి కొరకు కూడ, జమాఅత్ అభివృద్ధి కొరకు కూడ. శత్రువు అసఫలము, ఓటమి కొరకు కూడ. అల్లాహ్ తాలా వైభవము, గొప్పతనము బహిర్గతమగుటకు కూడ, ప్రపంచము నేడు దైవ ఉనికిని నిరాకరించుచు పోవుచున్నది. అల్లాహ్ తాలాను గుర్తించును గాక! అల్లాహ్ తాలా మన పాపములను, బలహీనతలను క్షమించుగాక! (ఆమీన్)

☼☼☼

# జుమా ప్రసంగము

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తనకు తాను ప్రవక్తనని ప్రకటించుకోని లేదా మనము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహస్సలాం గారిని ప్రవక్తగా విశ్వసించి ఖత్మే నబువ్వత్‌ను తిరస్కరించినామని, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వాగ్దానం చేసిన మరియు జమాఅత్‌ను స్థాపించిన నాటి నుండి ప్రారంభించి నేటి వరకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరియు వారిని విశ్వసించిన వారిపై ముసల్మానులు పదే పదే నిందలు మోపుచున్నారు. వాస్తవానికి ఇది మనపై చేయుచున్న తప్పుడు ఆరోపణ అని, అపవాదమని మనకు తెలుసు.

గతంలో కన్నా అధికంగా ఇస్లామీయ విద్యను అభ్యసించండి. మీరు ముసల్మానులే అని, ఇస్లాం బోధనలకు అనుగుణంగా నడుచుకొంటామని, ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను అంతిమ ప్రవక్తగా విశ్వసించుతామని, వారి సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణీల ప్రకారం, ఆ భవిష్యవాణీలను అనుసరించే రావలసిన మసీహ్ మౌవూద్‌ను ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి శిష్యుడిగా, వారి(స)ని అనుసరించే ప్రవక్తగా మాత్రమే విశ్వసించెదమని మీ మిత్రులకు కూడా తెలుపండి.

వ్యతిరేకులు ఎప్పుడు వ్యతిరేకతలలో చెలరేగినా కూడ వారి వ్యతిరేకత జమాఅత్‌కు ఎల్లప్పుడు ఎరువుగానే పనిచేయించు అల్లాహ్ విధానాన్ని మనము చూస్తూనే ఉన్నాము. దీని వలన మనము ఏనాడు ఆందోళన చెందలేదు, ఆందోళనకు గురి కాలేదు, ఇకపై కూడ ఎలాంటి ఆందోళనకు గురి కాకూడదు. ఈ ప్రస్తుత వ్యతిరేక చర్యల వలన మీడియా ద్వారా విస్తృతస్థాయిలో జమాఅత్ ప్రచారం జరిగినది. బహుశా ఇంత తక్కువ సమయంలో మనము కూడ ఇంత విస్తృతముగా ప్రచారం చేయలేక పోయేవారము.

తమ గురువైన హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి పదవి, స్థానమును కేవలం విద్యా, విజ్ఞానం ద్వారనే నిరూపించారనే కాకుండ ఇస్లాం బోధనల ఆచరణాత్మక దృశ్యం కూడ వారి (అ) బోధనలలో, ఆచరణలలో చూపిరి.

**సయ్యిద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 29 ఏప్రిల్ 2016 ( 29 షహాదత్ 1395 హి.ష) తేదీన మస్జిద్ బైతుల్ ఫుతూహ్, లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَ رَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తనకు తాను ప్రవక్తనని ప్రకటించుకోని లేదా మనము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహస్సలాం గారిని ప్రవక్తగా విశ్వసించి ఖత్మే నబువ్వత్‌ను తిరస్కరించినామని, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వాగ్దానం చేసిన మరియు జమాఅత్‌ను స్థాపించిన నాటి నుండి ప్రారంభించి నేటి వరకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరియు వారిని విశ్వసించిన వారిపై ముసల్మానులు పదే పదే నిందలు మోపుచున్నారు. వాస్తవానికి ఇది మనపై చేయుచున్న తప్పుడు ఆరోపణ అని, అపవాదమని మనకు తెలుసు. మనము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బోధనల ప్రకారమే ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ప్రవక్తుత్వపు ఖాతమియ్యత్‌ను ఇతర ముసల్మానుల కన్న ఎన్నో రెట్లు అధికంగా స్వీకరించి దానిని ఆచరణాత్మకంగా నిరూపించి మరియు ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అభిమానమును మన హృదయాలలో నింపుకుని వారు సల్లల్లాహు అలైహి వసల్లం తీసుకవచ్చిన ధర్మమును వ్యాపింపజేయుటకు కృషిచేయున్నాము. అంతేగాకుండా అల్లాహ్ తాలా అనుగ్రహము వలన హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి బోధనల వలన ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి స్థాయిని అహ్మదీయులు అర్థం చేసుకున్నంతగా ఇతర ముసల్మానులు వారి స్థాయిలో లక్షవ వంతు కూడ అర్థం చేసుకోలేదు. మొత్తానికి ఖత్మెనబువ్వత్‌ను అడ్డుపెట్టుకొని ఇతర ముసల్మానులు అహ్మదియ్యత్‌ను లేదా అహ్మదీయులను వ్యతిరేకించుచు వస్తున్నారు. కొన్ని కొన్ని సందర్భాలలో ఏదో ఒక విషయంపై ఇందులో ఉప్పెనలు కూడ వచ్చుచుండును, లేదా పేరు గాంచిన ఉలమాలు మరియు ఇస్లామీయ సంస్థలు ముసల్మానులను ఈ విషయంలో గతంలో కన్నా అధికంగా రెచ్చగొట్టుటకు ప్రయత్నించెదరు. కొన్ని రోజుల క్రితం గ్లాస్కోలో ఒక అహ్మదీయుడు అమరత్వం పొందినాడు. దాని వలన ఈ విషయంలో తలెత్తే సమస్యల నుండి వ్యతిరేకులు తమను తాము కాపాడుకొనుట కొరకు దీనిని ధార్మిక సమస్యగా చిత్రీకరించుటకు ప్రయత్నించిరి. కాని ప్రభుత్వపు న్యాయబద్ధ విధానం వలన, ప్రెస్ వారు కనబర్చిన అమితమైన ఆసక్తి వలన వ్యతిరేకులు బాహ్యంగా తమ తప్పిదమును స్వీకరించినట్లు నటించిరి. కాని అనేక ఇస్లామీయ సంస్థలు, ఇక్కడి ముసల్మానులలో పేరుగాంచిన ఒక పెద్ద సంస్థ కూడ వెంటనే అహ్మదీయులు ముస్లింలు కారు అని పట్టు వీడకుండ మొండివైఖరిని ప్రదర్శించెను. వారి మస్జిద్‌లలో ఈ విషయాన్ని అతిగా ప్రచారం చేసిరి. అంతేగాకా సాధారణ ముసల్మానుల హృదయాలలో కూడ ఈ విషయాన్ని ఎంతగా నాటినారనగా బహుశా పూర్తిగా కలిమ కూడ గుర్తులేని, ఖత్మె నబువ్వత్ అనగా ఏమిటో తెలియని ముసల్మానులు పాఠశాలలో అహ్మదీ బాలబాలికలను మీరు ముసల్మానులు కారు అని అనే అంతటి స్థాయికి చేరుకున్నారు. కొన్ని రోజుల క్రితం కొందరు అహ్మదీ బాలబాలికలు మాతో ఈ విధముగా ప్రవర్తించుచున్నారని నాకు లేఖలు కూడ వ్రాసిరి. అందుకు నేను వారికి ఇచ్చే సమాధానం ఏమిటనగా గతము కంటే అధికంగా ఇస్లామీయ విద్యను అభ్యసించండి. మీరు ముసల్మానులే అని, ఇస్లాం బోధనలకు అనుగుణంగా నడుచుకొంటామని, ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను అంతిమ ప్రవక్తగా విశ్వసించుతామని, వారి సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణీల ప్రకారం, ఆ భవిష్యవాణీలను అనుసరించే రావలసిన మసీహ్ మౌవూద్‌ను ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి శిష్యుడిగా, వారి(స)ని అనుసరించే ప్రవక్తగా మాత్రమే విశ్వసించెదమని మీ మిత్రులకు కూడా తెలుపండి. ఏది ఏమైనప్పటికి ప్రపంచపు దేశాలలో అహ్మదీయులకు వ్యతిరేకంగా ఇలాంటి ఉపద్రవాలు అప్పుడప్పుడు ఎదురవుతూనే ఉంటాయి. నేటి కాలంలో మీడియా వలన, వేగవంతమైన ప్రయాణ సాధనాల వలన, సౌకర్యాల వలన, సులభమైన పరికరాల వలన వ్యతిరేకులు, వ్యతిరేకతలు అన్ని ప్రాంతాలకు చేరుకొనుచున్నాయి. అందువలనే నేడు అల్లకల్లోలములు సృష్టించుటలో పేరుగాంచిన ఈ మౌల్వీల నుండి ప్రపంచములోని ఏ దేశము కూడ సురక్షితంగా లేదు. గతంలో ఆఫ్రికా ఖండంలో చేరుకోని ఎన్నో ప్రాంతాలకు, దేశాలకు నేడు వీరు చేరుకుంటున్నారు. ఆ ఖండపు వాసులలో కొందరు అధర్మికులుగా, క్రైస్తవులుగా, నామ మాత్రపు ముసల్మానులుగా ఉండగా, అహ్మదీయులు అచటకు చేరుకొని, అచట జమాఅత్‌ను స్థాపించి, మస్జిద్‌లను నిర్మించి వారిని ముసల్మానులుగా తీర్చిదిద్దగా, ఈ పేరుగాంచిన ఉలమాలు

అక్కడికి కూడా చేరుకొని వీరు ముసల్మానులు కారని ప్రచారం చేయుచున్నారు. ఇవి వారు చేసే దాడులు, ఉపయోగించే ఆయుధాలు. వీటినే వినియోగిస్తుంటారు. వారు మదర్సాలలో, వారి గృహాలలో, వారి వంశీయుల నడుమ నేర్పించే ఇలాంటి విద్యల వలన, వారి పిల్లల మనస్సులో ఇలాంటి విషాన్ని నింపడం వలనే వారు ఇచటకు, (యూరప్) కు చేరుకొనుచున్నారు. అందుకే వీరు చేరుకొనుచున్న ప్రాంతాలలోని ప్రతి అహ్మదీయ బాలబాలికలు, యవకులు ఈ కాలంలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు విడమర్చి చెప్పిన వాస్తవమైన, అహ్మదియ్య జమాఅత్ సుస్థిరమైన ఇస్లామీయ బోధనలను తప్పకుండా పూర్తిగా నేర్చుకోవాలి. అవి ఏమిటనగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్ తాలా యొక్క చివరి ధర్మశాసనబద్ధులైన ప్రవక్తయని, ధర్మశాసనపరమైన ప్రవక్తుత్వం వారితోనే అంతమైనదని అనగా నేడు ఎలాంటి నూతన ధర్మశాసనం అవతరించదని, పవిత్ర ఖుర్‌ఆన్ చివరి శాసన గ్రంథమని, హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం శిష్యరికంలో విచ్చేయు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వారి (స) ఛాయచిత్రమైన ప్రవక్తయని, వారి (స) శాసనంనే కొనసాగించే ప్రవక్తయని, హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి శాసనంను ప్రపంచములో వ్యాపింపజేయువారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంయే అని తెలుసుకోవలెను. మొత్తానికి ఈ వ్యతిరేకత జమాఅత్‌తో ఎల్లప్పుడు ఉండును. వ్యతిరేకులు ఎప్పుడు వ్యతిరేకతలలో చెలరేగినా కూడ వారి వ్యతిరేకత జమాఅత్‌కు ఎల్లప్పుడు ఎరువుగానే పనిచేయించు అల్లాహ్ విధానాన్ని మనము చూస్తూనే ఉన్నాము. దీని వలన మనము ఏనాడు ఆందోళన చెందలేదు, ఆందోళనకు గురి కాలేదు, ఇకపై కూడ ఎలాంటి ఆందోళనకు గురి కాకూడదు. ఈ ప్రస్తుత వ్యతిరేక చర్యల వలన మీడియా ద్వారా విస్తృతస్థాయిలో జమాఅత్ ప్రచారం జరిగినది. బహుశా ఇంత తక్కువ సమయంలో మనము కూడ ఇంత విస్తృతముగా ప్రచారం చేయలేక పోయేవారము. ఇచటి మరియు ఆ దేశ ప్రజలలో కూడ జమాఅత్ వైపునకు చాలా శ్రద్ధ పెరుగుచున్నది. అంతేగాకా ధర్మముపై ఆసక్తి చూపని కొందరు యువకులకు కూడ అనగా జమాఅత్‌తో అంతగా అనుబంధము లేని వారికి, జమాఅత్ కార్యక్రమములలో పాల్గొనని వారికి, కేవలం పండుగ నమాజ్‌లకే కనిపించేవారికి, దూర ప్రాంతాలలో ఉండేవారికి కూడ మీడియా ద్వారా మనము హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ)ను ప్రవక్తగా విశ్వసించుతామనే విషయం, అది కూడ కేవలం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి శిష్యరికం వలనేనని తెలిసిపోయినది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి శిష్యరికపు హక్కును ఏవిధముగా నెరవేర్చినారో మరియు వారు (స) గారి ఖాతమున్నబియ్యీన్ స్థాయిని ఏ విధముగా స్థిరపర్చి చూపిరో, ఏ విధముగా మనకు మార్గదర్శనం చూపిరో, ఈ అంశాలను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి కొన్ని ఉపదేశముల ద్వార మీకు తెలియపర్చెదను. వారు (అ) ఇలా తెల్పిరి.

వాస్తవముగా గుర్తుంచుకోవలసిన విషయం ఏమిటనగా, ఒక వ్యక్తి ఎప్పటి వరకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఖాతమున్నబియ్యీన్‌గా స్వీకరించడో, ఎప్పటి వరకు ఈ నూతన ఆవిష్కరణల నుండి వేరు కాలేడో, ఎప్పటి వరకు ఆ నూతన ఆవిష్కరణలను వదిలి వేయడో (అనగా క్రొత్త క్రొత్త పద్ధతులు, అనేక రకాల ధ్యానాలు, ఇస్లాం ధర్మములో వారు కలుపుకొన్న అనేక రకాల ఇస్లామేతర సాంప్రదాయాలు) వీటి నుండి ఎప్పటి వరకు దూరం ఉండడో, (వీటిని హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) కలప లేదు, అనేక మంది ఉలమాలు మరియు సాధువులు కలిపినారు) అప్పటి వరకు ఆ వ్యక్తి ముసల్మానుడు కాజాలడు. మరల వారు (అ) ఇలా తెల్పిరి, ప్రతి ఒక్కరు తమ మాట, తమ ఆచరణల ద్వారా తమను తాము ఎప్పటి వరకు వాటి నుండి దూరం ఉంచుకొనరో, తమ మాటల, ఆచరణల ద్వార హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను ఖాతమున్నబియ్యీన్‌గా విశ్వసించరో వారు నిష్ప్రయోజకులు.

కావున కేవలం ఇవి మాటల వరకే పరిమితం కాకూడదు, ఆచరణాత్మకంగా కూడ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను అంతిమ ప్రవక్తగా విశ్వసించవలసిన అవసరం ఎంతైనా యున్నది. ఒక వేళ వారు విశ్వసించనిచో వ్యర్ధులే. స ఆది గారు ఎంతో ఉత్తముగా చెప్పారు, వారు ఇలా తెల్పిరి.

అనగా కష్టించడం, దైవభీతి పొందడం, స్వచ్ఛత, నిజాయితి కొరకు తప్పకుండ ప్రయత్నించవలెను. కాని హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పిన మార్గంను మాత్రం ఒక ఇంచు కూడ దాటకు.

మరల వారు ఇలా తెల్పిరి. జన జీవన స్రవంతి కొనసాగునంత కాలం వరకు అల్లాహ్ తాలా స్థిరపర్చిన రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క ప్రవక్తుత్వమును స్థిరపర్చుటకు, మరియు ప్రజలు తమ అవసరాల కొరకు ఏర్పాటు చేసుకున్న అసత్య ప్రవక్తుత్వాలన్నింటిని తునాతునకలు చేయుటకు అల్లాహ్ తాలా మన హృదయంలో ఉత్తేజంను నింపెను.

ఈ క్రొత్త క్రొత్త పద్ధతులను కనుగొని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి బోధనల నుండి దూరమైనారు. వాస్తవానికి వీరే ప్రవక్తుత్వపు ముద్రను చెరగొట్టువారు. ఆ మిద్దెలన్నింటిని చూడుము, మరియు మనము ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ప్రవక్తుత్వంపై విశ్వాసం తీసుక వచ్చామా? లేదా క్రియాత్మకంగా ఒక్క సారి ఆలోచించండి. (అనగా సాధువుల మిద్దెలను పరిశీలించుము, మరియు క్రియాత్మకంగా పరిశీలించుము. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఖత్మె నబువ్వత్‌ను మనము విశ్వసించామా? లేక వారా? మరల ఇలా తెలిపిరి. ఇది ఖత్మె నబువ్వత్‌ను కేవలం నోటి మాటల ద్వార స్వీకరించి, మన ఇష్టానుసారం ప్రవర్తించుచూ, తమ వేరొక శాసనమును తయారు చేసుకోవడమునే అల్లాహ్ తాలా ఖత్మె నబువ్వత్ ద్వారా కోరుకొనుచున్నాడా! ఇది ఎంతటి దౌర్జన్యమైన, దుర్మార్గమైన విషయమగును. బాగ్దాదీయులు తలక్రిందుల నమాజ్, అనే ఒక క్రొత్త నమాజ్‌ను కనుగొనడం జరిగినది. (కొన్ని ముస్లిం వర్గాల వారు, జాతులు) మరల ఇలా తెలిపిరి. పవిత్ర ఖుర్‌ఆన్‌లో గాని లేదా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఆదర్శంలో మనము ఇలాంటి నమాజ్‌ల ఆనవాళ్ళు మచ్చుకైన ఎక్కడైన కనిపించునా? అదే విధముగా లేదా **"యా షైఖ్ అబ్దుల్ ఖాదిర్ జీలానీ షైఅన్ లిల్లాహ్"** అనగా షేక్ అబ్దుల్ ఖాదర్ జీలాని (రహ్మ) దేవుని చక్రవర్తియని పిలుచుకోవడం కూడ పవిత్ర ఖుర్‌ఆన్ ద్వారా ఎక్కడైన నిరూపితమవుతున్నదా? ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి సమయంలో షేక్ అబ్దుల్ ఖాదిర్ జీలాని రహ్మతుల్లాహి గారి ఉనికియే లేకుండెను. అట్టి పరిస్థితులలో మరెవరు నేర్పినారు? సిగ్గుపడండి. ఇస్లామీయ శాసనమును అనుసరించడం, దానిని కొనసాగించడం అని దీనినే అందురా? ఒక ప్రక్క మీరు ఇస్లామీయ సిద్ధాంతాలను విశ్వసించినామని తెలుపుచు, వాటికి భిన్నమైన పనులు చేయుచు పైగా నేనే ఖత్మె నబువ్వతున్ యొక్క ముద్రను చెరిపివేసినానని నన్ను నిందుంచుచున్నారు ఇందుకు మీరు అర్హులేనా? మీరే ఆలోచించుకోండి. వాస్తవానికి సత్యమైన విషయం ఏమనగా ఒక వేళ మీరు మీ మస్జిద్‌లలో దురాచారాలకు అవకాశం కల్పించకుండ ఉండి, ప్రవక్తల నాయకులైన సల్లల్లాహు అలైహి వసల్లం గారి సత్యమైన ప్రవక్తుత్వంను విశ్వసించి, వారి (స) జీవన విధానాన్ని మరియు నడవడికను తమ మార్గదర్శనంగా స్వీకరించి అనుసరించినచో మరల నేను అవతరించ వలసిన అవసరం ఎందుకు వచ్చును. మీ అసత్య ప్రవక్తల విగ్రహాలను విరగొట్టి వాటిని నామరూపాలు లేకుండ చేయుటకై రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం గారి దుప్పటిలో ఒక వ్యక్తిని అవతరింపజేయవలెనని మీ ఈ దురాచారములు, నూతన ప్రవక్తలే, అల్లాహ్ యొక్క ఉక్రోషంను రెచ్చగొట్టినవి. కావున ఈ కార్యసిద్ధి కొరకే అల్లాహ్ తాలా నన్ను అవతారునిగా పంపెను.

మరల వారు ఇలా తెల్పిరి. మిద్దెలపై ఆసీనులైన వారికి సాష్టాంగాలు చేయుట, లేదా వారి గృహాల చుట్టూ తిరుగుట ఇవి కేవలం సాధారణమైన, స్వల్పమైన విషయాలు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ప్రవక్తుత్వంను మరియు వారి గౌరవంను మరల స్థాపించుటయే లక్ష్యముగా అల్లాహ్ తాలాయే ఈ జమాఅత్‌ను స్థాపించెను. ఒక వ్యక్తి ఒకరికి ప్రియుడుగా చెప్పుకొనబడుచున్నప్పుడు, ఒక వేళ ఆ వ్యక్తికి ఇలాంటి వారు వేల సంఖ్యలో మరికొందరు ఉన్నచో ఆ వ్యక్తియొక్క ప్రేమ, అభిమానంలో ప్రత్యేకత ఏమియుండును? (అనగా ఒక వ్యక్తికి ముందుగా ఒకరి పట్ల ప్రేమ కల్గినప్పుడు, ఆ తరువాత ఆ వ్యక్తికి కొన్ని వేల మందిపై కూడ మొదటి వ్యక్తిపై నున్న ప్రేమాభిమాలు కల్గినచో, ఆ మొదటి వ్యక్తిపై నీవు చూపించే ప్రేమాభిమానలలో ప్రత్యేకత ఏమి యుండును) వీరు ప్రకటించుకొనుచున్నట్లు ఒక వేళ నిజముగా రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం గారి ప్రేమలో వీరు మునిగి పోయినచో, మరి వీరు వేల దర్గాలను, సమాధులను వేడుకొనుటలో గల ఆంతర్యము ఏమిటో? ఒకవైపు పవిత్రమైన మదీనాను సందర్శించుకొంటూనే, అజ్మీర్ మరియు ఇతర దర్గాలలోనికి అరికాళ్ళతో,

నగ్న తలలతో ప్రవేశించుతారు, అంతేగాకా పాక్‌పతన్ దర్గా యొక్క కిటికి నుండి వెళ్ళడమే విముక్తికి మార్గమని భావించుకొందురు. (పాకిస్తాన్ మరియు భారత దేశంలోని కొన్ని ప్రాంతాలు ఇవి, ఇచట కొందరు మహా పురుషులు జన్మించిరి, వారి సమాధులు కూడ ఇచటనే గలవు. ఆ సమాధులను వేడుకొనుటకు ప్రజలు అచటకు వెళ్ళుచుంటారు). మరల తెలిపిరి. కేవలం ఆ కిటికి నుండి వెళ్ళడం వలనే విముక్తి లభిస్తుంది, మరే ఇతర సత్కార్యములు చేయవలసిన అవసరం లేదా?. ఒకరు ఒక రకమైన జండాను నాటుకోగా, మరొకరు మరో రకమైన రూపాన్ని అవలంభించుచున్నారు. వీరి ఉర్సులను, జాతరలను చూసినచో, వీరు ఏమి చేస్తున్నారని ఒక స్వచ్ఛమైన ముస్లిం హృదయం కంపించును. ఒక వేళ దేవునికి ఇస్లాం యొక్క పౌరుషం లేకుండ ఉన్నచో మరియు “ ఇన్నద్దీనా ఇన్‌దల్లాహిల్ ఇస్లాం” (ఆలె ఇమ్రాన్:20) దేవుని వాక్యం కాకుండ ఉన్నచో మరల “ఇన్నా నజ్జల్‌నజ్జిక్ర వ ఇన్నా లహూ లహాఫిజూన్” (అల్‌హిజర్:20) ను తెలుపకుండ ఉన్నచో నేడు ఖచ్చితముగా ఇస్లాం నామరూపాలు లేకుండ కనుమరుగు అయ్యేది, ఇందులో ఎలాంటి అనుమానం లేదు. కాని అల్లాహ్ తాలా యొక్క పౌరుషం ఉప్పొంగినది. అంతేగాకా రక్షించుతానని తాను చేసిన వాగ్దానం, తన కరుణ ఈ రెండు రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం గారి ప్రతిరూపంను మరల అవతరింపజేయుటకు, వారి (స) ప్రవక్తుత్వం సజీవమైనదని ఈ కాలంలో మరొకసారి నిరూపించుటకు ప్రోద్భలమును చూపినవి. అందువలనే అతడు ఈ జమాఅత్‌ను స్థాపించెను. నన్ను అవతారునిగా, మహ్దీగా తీర్చిదిద్ది పంపెను.

(మల్ఫూజాత్ సంపుటి 3 పుట 90-92, ఎడిషన్ 1985 లండన్)

మసీహ్ మౌఊద్ యొక్క అవతరణ ముఖ్యోద్దేశమును వివరించుచు హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం ఒక సందర్భమున ఇలా తెలిపిరి. నా ముఖ్యోద్దేశము, ఆశయం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహ వసల్లం గారి మహత్యమును ప్రదర్శించుట, వారి (స) వైభవమును సుస్థిరపర్చుట, నా విషయం సాధరణమైనది. ఎందుకనగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారిలో ఆకర్షించు మరియు మహోపకారమైన శక్తులు గలవు. వారి మహోపకారంలోనే నా విషయం దాగి యున్నది.

(మల్ఫూజాత్ సంపుటి 3 పుట 269, ఎడిషన్ 1985 లండన్)

అనగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారిలో అనుగ్రహం, ప్రయోజనం చేకూర్చె శక్తి గలదు. ఆ అనుగ్రహం, ప్రయోజనంలోనే నా గూర్చి దాగి యున్నదని తెల్పిరి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఈ అనుగ్రహమే హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం గారికి ఈ స్థాయిని ప్రసాదించినది. ఈ విధముగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి అనుగ్రహపు పరిధియే హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం గారిని తనలోకి చేర్చుకున్నది. కావున ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహివసల్లం గారిని సుత్తించుటలోనే వారి (స) గారి సత్యదాసుని పొగడ్త దాగియున్నది.

ముసల్మానులలో వెయ్యి సంవత్సరాల అంధాకార కాలం వలన వారిలో దురాచారములు, కల్పితాలు చోటుచేసుకున్నాయని, వాటిని సంస్కరించుటయే వారి(అ) అవతరణ యొక్క ముఖ్యోద్దేశమనే విషయంను గూర్చి మరల వారు ఇలా తెల్పిరి; దేవుని నుండి అవతరించు వారెవరు కూడ ఎలాంటి చెడు విషయాలను నేర్పించరు. వారు కేవలం దేవున్ని ఆరాధించండి, అతని ప్రాణులతో సత్ప్రవర్తనతో నడుచుకోండి, ప్రార్ధనలు చేయండి, ధర్మములో చోటు చేసుకున్న తప్పిదాలను వేరు చేయండి అని మాత్రమే నేర్పెదరు. కావున ఈ సమయంలో విచ్చేసిన నేను కూడ అంధాకార సమయంలో జనించిన తప్పిదాల సంస్కరణ కొరకు పంపబడినాను. అన్నింటికన్న పెద్ద పొరపాటు ఏమిటనగా అల్లాహ్ యొక్క వైభవమును, మహత్యమును మట్టిలో కలిపారు. ఒకవైపు క్రైస్తవులు ఏసు సజీవంగానే యున్నారని, మీ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సజీవంగా లేరని మరియు వారు రెండు వేల సంవత్సరాల నుండి సజీవంగానే ఉన్నందున, అతనిపై కాలం ఎలాంటి ప్రభావంను చూపనందున ఈ ఆధారంగానే ఏసు దేవుడని, దేవుని కుమారుడని నిరూపిస్తుంటే, మరోవైపు ముస్లింలు కూడ ఏసు సజీవంగా ఆకాశంపైకి వెళ్ళినారని, రెండు వేల సంవత్సరాల నుండి ఎలాంటి మార్పులు, చేర్పులు లేకుండ, అవే రూపురేఖలతో, అదే స్థితిలో ఉన్నట్లు, మరియు మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పరమ పదించినట్లు స్వీకరించడం జరిగనది. నేను నిశ్చయముగా తెలుపునది ఏమనగా రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం పరమ పదించినారనే పదాలను ముసల్మాను మౌల్వీల నోటి ద్వారా విన్నచో నా హృదయం కంపించిపోతుంది. ఎల్లప్పుడు అనుగ్రహంను ప్రసాదించే ప్రవక్తను పరమ పదించారని నిర్దారించడం కంటే ఎక్కువ దౌర్భాగ్యం, దుర్మార్గం ఇస్లాంకు ఎక్కడ గలదు. కాని ఈ తప్పిదము కేవలం ముస్లింలది మాత్రమే, వారు పవిత్ర ఖుర్‌ఆన్ సత్యతకు భిన్నంగా ఒక క్రొత్త విషయాన్ని పుట్టించిరి. పవిత్ర ఖుర్‌ఆన్‌లో మసీహ్ మరణం గూర్చి పూర్తిగా విపులీకరించబడి యున్నది. కాని ఆ తప్పిదాల సంస్కరణ బాధ్యతలను నాకే అప్పగించడం జరిగినది. ఎందుకనగా అల్లాహ్ తాలా నాకు “నిర్ణాయకులని” (హకం) అని నామకరణం చేయడమైనది. అల్లాహ్ తాలా ఎవరినైతే హకంగా చేసి పంపెనో వారి వద్ద ఈ వాస్తవాలు రహస్యంగా ఉండవు. మంచి విషయాలు రహస్యంగా ఉండవచ్చును. చివరి ఖలీఫా మసీహ్ మౌఊద్ అలైహిస్సలాంయేనని పవిత్ర ఖుర్‌ఆన్ ఖచ్చితమైన తీర్పునిచ్చినది, అందుకే అతడు అవతరించాడు. ఇప్పుడు కూడ ఎవరైన ఆ అంధకారపు ఆలోచనల వలే మూర్ఖంగా ఆలోచించినచో అతడు ఒక్కడే నష్టాన్ని చవి చూడకుండ ఇస్లాంనకు కూడ నష్టాన్ని చేకూర్చేవాడు కాగలడని నిర్ధారించడం జరుగును. వాస్తవానికి ఆ అసత్య అభిమతం లక్షల కొలది ముసల్మానులను మత భ్రష్ఠులను చేసినది. ఈ సిద్ధాంతము ఇస్లాంను చాలా కించపర్చినది, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారిని అవమానించినది. చనిపోయినవారిని బ్రతుకించేవ్యక్తిగా, ఆకాశంపైకి వెళ్ళిన వ్యక్తిగా, ప్రళయ కాలమున తీర్మానం చేయు వ్యక్తిగా ఏసు మసీహ్‌యే అని ఎప్పుడైతే మీరు అంగీకరించినారో అప్పుడే మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నవూజు బిల్లాహ్ ఏమి చేయనివారిగా మిగిలిపోవడం జరిగినది. వాస్తవానికి వారిని సర్వలోకాలకు కరుణామయుడిగా పేర్కొనడం జరిగినది. సర్వ ప్రాణకోటికి సందేశహరులుగా అవతరించారు. వారే ప్రవక్తలందరికి నాయకులు, ఎవరైతే తనకు తాను ముసల్మానుగా చెప్పుకొనే వారందరికి సిగ్గుమాలిన మరో అభిమతం కూడ గలదు అది ఏమిటనగా, ఇప్పుడున్న పక్షులలో కొన్ని మసీహ్‌వి కాగా, మరికొన్ని అల్లాహ్ తాలావి అని అందురు. (నవూజు బిల్లాహ్). ఏకేశ్వరవాదిగా పేరుగాంచిన ఒకరిని నేను ఒకసారి ప్రస్తుతం రెండు పక్షులను మీ ముందు ఉంచి ఇందులో ఏవి మసీహ్‌వి, ఏవి అల్లాహ్ తాలావియో గుర్తుపట్టగలరా? అని ప్రశ్నించగా, అన్ని కలసిపోయినవని సమాధానం ఇచ్చెను.

(మల్ఫూజాత్ సంపుటి 3 పుట 251,252 ఎడిషన్ 1985 లండన్)

ఇప్పుడు నేను హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం గారి జీవనశైలిని వెలికి తీసే వాక్యాలను, తమ గురువైన హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి పదవి, స్థానమును కేవలం విద్యా, విజ్ఞానం ద్వారనే నిరూపించారనే కాకుండ ఇస్లాం బోధనల ఆచరణాత్మక దృశ్యం కూడ వారి (అ) బోధనలలో, ఆచరణలలో కనిపించునని తెలుపే కొన్ని ఉపదేశములను, సంఘటనలను మీ ముందు వివరించెదను.

క్రైస్తవుడిగా మారిన అబ్దుల్ హక్ అనే పేరు గల ఒక నవయువకుడు ఒక రోజు హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహస్సలాంను కలుసుకొనుటకు ఖాదియాన్ వచ్చి హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహస్సలాం గారి సన్నిధిలో కొన్ని రోజులు ఉండెను, తారసపడిన ప్రతిసారి ఆ వ్యక్తిలో గల సంకోచాలను హజ్రత్ గారు నివృత్తి చేయసాగిరి. ఒక రోజు ఆ వ్యక్తి హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాంతో నేను ఒక క్రైస్తవునికి మీ గూర్చి తెలుపగా అతడు మిమ్ములను దూషించెను, అతడి ఈ చర్య వలన నేను చాలా బాధ పడ్డానని తెలుపెను. అందుకు హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం గారు ఇందులో బాధ పడవలసిన విషయం ఏమి ఉన్నది, వారి దూషించుచున్నందున నాకు ఏం బాధ కలగడం లేదు, దూషణలతో కూడిన అనేక లేఖలు ప్రతి రోజు నాకు వస్తూనే ఉంటాయి. పైగా వాటిని తీసుకొనుటకు నగదు కూడ చెల్లించ వలసి యుంటుంది. వాటిని తెరచి చూడగా దూషణలతో కూడిన పదజాలాలు ఉండును. అంతేగాకా ప్రకటనలలో కూడ వారు దూషించే పదజాలంనే వాడుచున్నారు. (నేటి రోజులలో పాకిస్తాన్‌లో కూడ ఇదే పరిస్థితి నెలకొన్నది, పెద్ద పెద్ద ప్రకటనలు చేయబడుతాయి.) ప్రస్తుతం ఉత్తరాల పైభాగంలో కూడ దూషిత పదజాలంను వ్రాసి పంపించుచున్నారు. కాని ఈ చేష్టల ద్వారా వారు ఏం సాధించగలరు, దేవుని దివ్యజోతిని వీరు ఆర్పివేయుదురా? ప్రవక్తలతో అవతారులతో ఎల్లప్పుడు ఈ విధంగానే ప్రవర్తించడం జరిగినది. కృతఘ్నులు ఈ విధంగానే ప్రవర్తించెదరు. మరల ఇలా తెలిపిరి. మేము ఎవరి ప్రతిరూపంగా అవతరించామో, అనగా ఏసు క్రీస్తు, వారితో ఎలా ప్రవర్తించిరి?. (అతడు క్రైస్తవుడిగా మారినందున ఏసుక్రీస్తు ఉదాహరణను ఇవ్వడం జరిగినది.) వారితో కూడ ఈ విధముగానే ప్రవర్తించారు, దూషించేవారు, దౌర్జన్యం చేసేవారు, శిలువపైకి ఎక్కించారు. మరల మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారితో ఏం జరగినది. అనుచిత స్వభావం

గలవారు నేటికి వారి(స)ని దూషించుచున్నారు. నేను మానవజాతి యొక్క స్వచ్ఛమైన మేలు కోరువాడను, ఎవరైతే నన్ను తన శత్రువుగా భావించునో, అతడు స్వయంగా తన ప్రాణానికే శత్రువు.

(మల్ఫూజాత్ సంపుటి 3 పుట 126 ఎడిషన్ 1985 లండన్)

నేను తెల్పిన విధముగా అబ్దుల్ హఖ్ పేరుగల వ్యక్తి చాలా రోజుల వరకు ఖాదియాన్‌లో ఉండెను, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారితో సంభాషణలు కొనసాగేవి, అ వ్యక్తి ప్రశ్నలకు వారు (అ) సమాధానములు ఇచ్చేవారు. ఒక రోజు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అతనికి సలహా ఇచ్చెను, నేను పదే పదే మీకు తెల్పునది ఏమనగా ఎప్పటి వరకు మీకు ఏదేని విషయం అర్థం కాదో అప్పటి వరకు దానిని గూర్చి తెలుసుకొనుటకు ప్రశ్నించుతు ఉండుము. ఒక విషయం అర్థం కాకుండానే అర్థం చేసుకున్నాని తెలుపడం మంచి పద్ధతి కాదు, అది దుష్ఫలితము నిచ్చును. ఈ విధముగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రోత్సహించేవారు, పదే పదే ప్రశ్నించమని సూచించేవారు. ప్రజలపై సత్యము బహిర్గతము కావలెను, ఆ సత్యమును వారు స్వీకరించవలెననే తపన వారి(అ)కి ఉండేది. ఈ యువకునికి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను ప్రశ్నించిన సిరాజుద్దీన్ క్రైస్తవున్ని గూర్చి కూడ తెలుసును. అతని ప్రశ్నలన్నింటికి సమాధానలు కూడ ఇవ్వడం జరిగినది, పైగా వాటిని ప్రచురించిరి కూడ. వాటిని గూర్చి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెల్పిరి:

సిరాజుద్దీన్ కూడ ఇక్కడి వచ్చెను, అతను కూడ ఈ విధముగానే ఉండేవాడు, కాని ప్రయోజనంను పొందలేదు. అనగా అతడు కూడ ప్రశ్నలు అడిగేవాడు, కాని నిశ్శబ్దముగా ఉండేవాడు, పూర్తి అవగాహన కోసం మళ్ళీ ప్రశ్నించేవాడు కాదు, ఇచటకు వచ్చి కూడ అతడు ఎలాంటి ప్రయోజనంను పొందలేదు. ప్రతి సమాధానమునకు కేవలం అవును అవును అంటూ ఉండేవాడు, హృదయంలో తలెత్తే అనుమానలను, అపోహలను దూరం చేసుకొనుటకు ఏనాడు సదుద్దేశముతో ప్రయత్నం చేయలేదు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను సమయానుకూలంగా ప్రశ్నించలేకపోయెను, కేవలం తాను ముందుగా వ్రాసుకొచ్చిన ప్రశ్నలను మాత్రమే అడుగేవాడు. లేదా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వివరించిన విషయాలను విని కేవలం అవును అవును అని అనేవాడు. సిరాజుద్దీన్ గూర్చి నీకు ఏమైన తెలుసునా అని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అబ్దుల్ హఖ్‌ను ప్రశ్నించగా, అవును తెలుసును, ఖాదియాన్‌కు వచ్చుచుండగా, అచటికి వెళ్ళవద్దని, ఒకసారి మనము సత్యధర్మమును పొందినపుడు (సిరాజుద్దీన్ కూడ ముస్లిం నుండి క్రైస్తవునిగా మారెను, సత్య ధర్మము అనగా వారి దృష్టిలో క్రైస్తవ ధర్మము) మరల సత్యాన్వేషణ చేయవలసిన అవసరం ఎందుకని అడ్డుకొనుటకు ప్రయత్నించినట్లు అబ్దుల్ హఖ్ సమాధానం ఇచ్చెను. అంతే గాకా నేను (సిరాజుద్దీన్) అచటికి వెళ్ళినప్పుడు, నన్ను పంపుటకు వారు చెమటలో తడుచుకుంటూ 3 మైళ్ళ దూరం వరకు వచ్చిన విషయంను కూడ సిరాజుద్దీన్ చెప్పినట్లు అబ్దుల్ హఖ్ తెలుపెను. ఒక క్రైస్తవున్ని తిరిగి పంపించుటకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం 3 మైళ్ళ దూరం వరకు వెళ్ళిరి. అతిథి మర్యాదలలో అత్యంత ఉత్తమమైన లక్షణం ఇది, దీనిని కూడ వారు (అ) ప్రదర్శించిరి. బదర్ సంపాదకీయులు ఆ సమయంలో ఈ విషయంపై ఒక సూచికను వ్రాసిరి అది ఏమనగా, స్వచ్ఛమైన స్వభావంగల వారందరు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి దయా ప్రపూర్ణమైన మానవత దృక్పథంను గ్రహించండి, మరల వారి ఆవేదనను అర్థం చేసుకొనండి. ఒక ఆత్మను కాపాడటం కొరకు 3 మైళ్ళు దూరం వెంట వెళ్ళడం మానవతా దృక్పథం కాదా ? హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కేవలం మానవత దృక్పథంతోనే ఒక క్రైస్తవుని కాపడుట కొరకు అతని వెంట మూడు మైళ్ళ దూరం వరకు వెళ్ళిరి. మరల సంపాదకులు వ్రాసిరి, అలా కానిచో సిరాజుద్దీన్‌తో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంనకు మరే ఇతర పని గలదు? ఒక వేళ మీలో స్వచ్ఛమైన మనస్తత్వం ఉన్నచో వారి (అ)లో గల మానవత్వ దృక్పథపు ఈ ఆవేదనను అర్థం చేసుకోగలరు. మా కోసం ఇంతగా పరితపించే వాడా! నీకు అల్లాహ్ శుభములు. ఓ శుభప్రదమైన పురుషుడా! శుభములను స్వీకరించుము. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరల అబ్దుల్ హఖ్‌తో ఇలా తెల్పిరి. ఎంత విచారకరం! అతను (సిరాజుద్దీన్) ఇచట ఉండి నమాజ్‌లు ఎందుకు సల్పినాడని ప్రశ్నించలేక పోయావా? (అతడు ఖాదియాన్‌కు వచ్చినప్పుడు నమాజ్‌లు కూడ చేసేవాడు.) నేను సంతృప్తి చెందినానని నాతో అనలేదా ? ఒక వేళ అతడు నా ఎదుట ఉన్నచో నేను అతనిని ప్రమాణ పూర్వంగా ప్రశ్నించేవాడిని. ఎదుట ఉన్నచో కొంచమైన బిడియం ఉండేది. మొత్తమునకు అబ్దుల్ హఖ్ గారు ఇలా తెల్పిరి. నమాజ్‌ల గూర్చి నేను అతనిని ప్రశ్నించినపుడు అతడు నమాజ్‌లు చేసినట్లు అంగీకరించెను. అందుకు అబ్దుల్ హఖ్ నేను కూడ శీతల ప్రాంతమునకు వెళ్ళి నిర్ణయించుకుంటాను అని అతనికి (సిరాజుద్దీన్‌కు) సమాధానం ఇచ్చెను. అందుకు సిరాజుద్దీన్ మిర్జా గారు చాలా ప్రసిద్ది చెందుటను కోరుకుంటున్నాడు, నేను నాలుగు ప్రశ్నలు అడుగగా వాటిని సమాదానాలతో ప్రచురించెనని సర్దిచెప్పెను. ఈ విషయంను వివరిస్తు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అబ్దుల్ హఖ్‌తో ఇలా తెల్పిరి, ఇందులో ప్రసిద్ధి చెందవలెనన్న ప్రశ్నే లేదు, మేము సత్యాన్ని ఎందుకు దాచి పెట్టవలెను. ఒక వేళ దాచినచో మేము పాపత్ములుగా లెక్కించ బడుదుము. ఇందుకు మేము అపరాధమును చెల్లించవలసి యుండును. దేవుడు నన్ను అవతారుడిగా పంపినప్పుడు నేను సత్యమునే తెలియ పర్చెదను. మరియు ఏ కార్యము నాకు అప్పగించబడినదో ఆ కార్యమును మానవజాతి వరకు చేరవేయుదును. ఈ విషయంలో నన్ను ఎవరైన ప్రసిద్ధి చెందుటకే చేయుచున్నాడు అని, లేదా మరే విధముగానైన నా గూర్చి ప్రచారం చేసిన నాకు ఎలాంటి పట్టింపు లేదు. ఇక్కడ మరి కొన్ని రోజులు గడుపుటకు రమ్మని మీరు వారికి మరల ఒక లేఖ వ్రాయుము.

కావున ఏ కార్యముతో, ఏ కార్యము కొరకు అల్లాహ్ తాలా వారిని అవతరింపజేసెనో, దానిని కేవలం ఒకే వ్యక్తి వరకు పరిమితం చేయలేదు. దానితో తరాలకు కూడ ప్రయోజనం చేకూర్చవలెనని ప్రయత్నించిరి. దీని ద్వారా ఇస్లాం యొక్క వాస్తవము బహిర్గతమగును. అందు కొరకే కేవలం వారి ప్రసిద్ధికై గాకుండ ఇతరుల కొరకు ఆ ప్రశ్నలను సమాధానాలతో ప్రచురించిరి. వారి ప్రతి పని కేవలం ఇస్లాం మరియు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి కీర్తి, ప్రతిష్టలను నిలబెట్టుట కొరకే అని దీని ద్వార కూడ ఋజువు అవుతుంది.

మొత్తానికి ఈ విషయాలన్ని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు ప్రతి రోజు సాయంకాలపు నడక కోసం వెళ్ళు సమయంలో అబ్దుల్ హఖ్‌తో చర్చించినవి. ఒక రోజు ఈ విషయాలను గూర్చి చర్చించుకుంటు వారు (అ) గృహ సమీపంనకు చేరుకొనిరి. ఆ సమయంలో హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) అబ్దుల్ హఖ్‌ను ఉద్దేశించి ఇలా తెల్పిరి; మీరు మా అతిథులు, మెహమాటం లేకుండ ఉండే అతిథియే విశ్రాంతిని పొందగలడు. కావున మీకు ఏమి అవసరము ఉన్నను మెహమాటం లేకుండా అడుగుము. మరల జమాఅత్ సభ్యులను ఉద్దేశించి: చూడండి వీరు మన అతిథులు! మీరందరు వీరితో చాలా సత్ప్రవర్తనతో మెలుగుము. వారికి ఎలాంటి అసౌకర్యము కలుగకుండా చూచుకొనుము అని తెలిపి గృహములోనికి వెళ్ళిరి. సత్యాన్వేషణ కొరకు వచ్చు వారికి సంతృప్తి చెందునట్లు సందేశమును అందించుటకై, బాహ్యంగా కూడ వారికి అన్నిరకాల సౌకర్యములు అందించి విశ్రాంతి చేకూర్చుటకై ప్రతి అతిథికి కూడ వారు(అ) వ్యక్తిగతంగా మర్యాదలు చేసేవారు.

ఒక పర్యాయము ఒక అనారోగ్యున్ని పరామర్శించుటకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వెళ్ళిన విషయమును నేను ప్రస్తావించెదను. కాని నేటి ఫకీర్లు, సాధువుల వలే మేము దు:ఆ చేయుదుము, మా దు:ఆలు స్వీకరించబడుతాయి అని తమ ఘనకార్యమును వెల్లడించుకోకుండ అతనికి దేవుని ఏకేశ్వరత్వంపై, దు:ఆ స్వీకరింపబడుటలో గల అంతర్యాన్ని, తమ స్థితులను దేవుని ప్రీతి కనుగుణంగా ఉండునట్లు మార్చుకొనుటకై సూచించిరి. ఆ సంఘటన ఇలా కలదు. ఖురైషి గారు చాలా రోజుల నుండి అస్వస్థతకు గురైనందున ఖాదియాన్ దారుల్ అమాన్‌లో హజ్రత్ హకీముల్ ఉమ్మత్ హజ్రత్ నూరుద్దీన్ (ర) గారి వద్దకు వైద్యం కొరకు వచ్చిరి. వారు అనేక పర్యాయములు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారితో దు:ఆ కొరకు విన్నవించుకొనిరి, వారు (అ) నేను దు:ఆ చేయుదునని సంతుష్టినిచ్చిరి, మరల ఒక రోజు సాయంత్రము ఖురైషి గారు నేను మిమ్ములను కలుసుకోవాలని ఉన్నది, కాని నా కాళ్ళకు వాపు రావడం వలన నేను మీ సన్నిధిలో హాజరు కాలేక పోవుచున్నాను అని హజ్రత్ మౌల్వి నూరుద్దీన్ (ర) గారితో సందేశము పంపిరి. ఆ విషయముపై హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) స్వయంగా ఆగష్టు 11 వ తేదీన పరామర్శించుటకు వచ్చెదనని సమాచారం ఇచ్చిరి. సమాచారం మేరకు ఒక రోజు హుజూర్ గారు సంధ్యవేళలో కాలి నడకకు వెళ్ళుచుండానే ఆ కాలని వాసులు ఖురైషి గారు ఉంటున్న ఇంటిని చుట్టు ముట్టిరి, కొద్ది సమయం వరకు అస్వస్థతకు గల కారణాలను గూర్చి చర్చించుకున్నాక, హుజూర్ గారు వారికి అల్లాహ్ ఆదేశాలను గూర్చి తెల్పిరి. ప్రచారపు ఏ

అవకాశమును కూడ హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) కోల్పోయేవారు కాదు. పైగా వారు (అ) ఇస్లాం యొక్క వాస్తవమైన భోధనలను కూడ తెలియజేయ తలంచిరి. వారు (అ) ఇలా తెల్పిరి: నీ విన్నపాలు నాకు చేరుతున్నాయి, నేను దు:ఆ చేసినాను, కాని వాస్తవం ఏమిటనగా ఎప్పటి వరకైతే దేవుని ప్రీతి పాత్ర ప్రభావం చూపలేదో అప్పటి వరకు కేవలం దు:ఆ ఒక్కటే ఏమి చేయలేదు. సాధారణ ప్రజానికానికి ఎన్నో కష్టాలు ఎదురవుతూనే ఉంటాయి, కాని పాలకులు కొంచెం శ్రద్ధ చూపిన లేదా సూచించిన ఆ కష్టాలన్నీ దూరం అవుతాయి. సదుపాయాలు కావలసిన కొందరు తమ సమస్యల గూర్చి పాలకులకు విన్నవించెదరు, పాలకుల ఆసక్తి, శ్రద్ధ వలన వారి సమస్యలు చాలా వరకు దూరం అవుతాయి, అదే విధముగా అల్లాహ్ తాలా ఆదేశాలకు అనుగుణంగానే సృష్టిలో ప్రతి ఒక్కటి రూపొందుతుంది. నేను దు:ఆ చేసినాను కాని అతడు కోరుకున్నప్పుడే నా దు:ఆ స్వీకరించబడుతుంది. ఎందుకనగా అతడు "ఉద్ ఊని" తో పాటు " అస్తజిబులకుం" ను కూడ జోడించినాడు. అనగా నేను మీ దు:ఆలను స్వీకరించెదను (ఇందులో దేవుని ప్రీతి ముఖ్యము) అందుకొరకు అల్లాహ్ తాలా ఆదేశాలను శిరసా వహించుతు, అతనినే ఆరాధించవలెను. ఇది నిబంధన. మరల వారు ఇలా తెలిపిరి: భక్తుడు తన స్థితులలో స్వచ్ఛమైన మార్పును తెచ్చుకోవడం తప్పనిసరి. మరియు లోలోపలనే అల్లాహ్‌తో సంధి కుదుర్చుకోవలెను. మరియు ప్రపంచమునకు ఏ ఉద్దేశముతో వచ్చెనో దానిని గుర్తుంచుకోవలెను. ఆ లక్ష్యమును మనము ఎంతవరకు సాధించుకొన్నాము, ఎప్పటి వరకైతే మానవుడు తన చర్యలతో అల్లాహ్ తాలాను ప్రకోపానికి గురి చేయడో అప్పటి వరకు మానవునికి ఎలాంటి కష్టాలు ఎదురు పడవు. కాని మానవుడు తనలో స్వచ్ఛమైన మార్పును కల్గించుకొన్నచో అల్లాహ్ తాలా అతనిపై తన కనికరమును కురిపించును. ఆ విధముగా వైద్యునికి వివేకం లభించును. అనగా అల్లాహ్ తాలా అతనిపై కరుణను కురిపించినచో వైద్యునికి జబ్బును గూర్చి పూర్తి అవగాహన కల్గుతుంది. అల్లాహ్ తాలా అతనికి ఆ నేర్పును ప్రసాదించుతాడు. మరల వారు (అ) ఇలా తెలిపిరి అల్లాహ్ తాలాకు ఏ పని కూడ కష్టతరమైనది కాదు, అతని ఘనత ఎంతటి గొప్పదనగా "ఇన్నమా అమ్‌రుహు ఇజా అరాద షైఅన్ అన్ యఖూల లహూ కున్ ఫయకూన్" (యాసీన్:83) అనగా 'అతడు ఏదైన చేయ దలచినచో అతడు కేవలం ప్రారంభము కమ్ము అని ఆదేశించగా అది ప్రారంభమై దాని దశలన్నింటిని పూర్తి చేసుకొని అతని ఆదేశానుగుణంగా అది ఏర్పడును". మరల వారు (అ) ఇలా తెలిపిరి: ఒకసారి నేను ఒక పత్రికలో ఈ విషయంను చదివినాను, ఒక డిప్యూటి కమీషనర్ పేన్సిల్‌తో గోళ్లలో గల మట్టిని తీసుకొంటున్నాడు. దాని వలన అతని చేతికి వాపు వచ్చినది, వైద్యుడు చేతిని తీసివేయవలెనని సూచించెను, అతడు ఆ విషయంను తేలికగా తీసుకొనెను, ఫలితముగా అతడు మరణించెను. ఈ విధముగానే నేను కూడ ఒకసారి నా గోరుతో పెన్సిల్‌ను చెక్కినాను, మరుసటి రోజు నేను కాలి నడకకు వెళ్ళగా డిప్యూటి కమీషనర్ సంఘటన నాకు గుర్తుకు వచ్చినది. ఇంతలోనే నా చేతికి వాపు కూడ వచ్చినది. వెంటనే నేను దు:ఆ చేసినాను, అందుకు సమాధానంగా దైవవాణి అందినది. కొద్ది సమయంలోనే చేతి వాపు తగ్గినది. ఎలాంటి భాధ లేకుండెను. వాస్తవం ఏమిటనగా దేవుడు తన అనుగ్రహంను ప్రసాదించినచో ఏ బాధ ఉండదు. కాని అందుకు నిబంధన ఏమిటనగా మానవుడు తనను తాను మార్చుకొనవలెను, తరువాత ఎవరి వలన ప్రయోజనం చేకూరునని గ్రహించునో అతని జీవితానికి వృద్ధిని చేకూర్చును. అనగా అతని అయుష్షును పెంచుతాడు. "వ అమ్మా మా యన్‌ఫవున్నాస ఫయమ్‌కుసు ఫిల్ అర్జి" (అర్రాద్:18) అనగా ఏ వస్తువైతే ప్రజలకు ప్రయోజనం చేకూర్చునో అది నేలపై సుస్థిరంగా ఉండును. ఈ విషయమును గూర్చి ప్రాచీన గ్రంథాలలో కూడ గలదు. హిజ్‌కీల్ ప్రవక్త గ్రంథములో కూడ గలదు. మానవుడు అతి ముఖ్యమైన కార్యోద్ధరణకై పంపబడెను. కాని సమయాను కూలంగా వారు ఆ పనిని చేయలేనిచో అల్లాహ్ తాలా వారిని పంపించి వేయును. సేవకుడినే చూడండి, అతడు సరిగా పని చేయనిచో అతని యజమాని అతనిని పనిలో నుండి తొలగించును. అలాంటి పరిస్థితులలో మరి దేవుడు ఎలా భాధ్యతలను నిర్వహించని వ్యక్తులను సుస్థిరంగా ఉంచును.

మరల ఇలా తెల్పిరి: "మా మిర్జా గారు అనగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి కీ॥శే॥ లైన తండ్రి గారు, 50 సంవత్సరముల వరకు వైద్యం చేస్తూనే ఉండిరి. ఇది ఆ వ్యక్తి గారి వాక్యము, ఆ కాలంలో వారికి ఎలాంటి చిట్కా లభించలేదు. వాస్తవము ఏమిటనగా అల్లాహ్ తాలా అనుగ్రహం లేకుండా మానవుని శరీరంలోకి చేరు ఏ కణం కూడ ఏనాడు ఏ విధమైన ప్రయోజనంను చేకూర్చదు. పశ్చాత్తాపంను, క్షమాపణలు అధికంగా వేడుకొనవలెను, తద్వారా అల్లాహ్ తాలా అనుగ్రహాన్ని ప్రసాధించును. దేవుని అనుగ్రహం లభించినచో దు:ఆలు తప్పకుండా స్వీకరించబడుతాయి. దేవుడు ఈ విషయాన్నే ఈ విధముగా తెలిపెను, నేను మీ దు:ఆలను తప్పకుండా స్వీకరించుతాను. మరో చోట ఇలా తెలిపెను, మీరు నా సృష్టి నియమాలను పాటించాలి. అందువలనే ఎప్పటి వరకైతే అల్లాహ్ అనుగ్రహపు ఛాయలు కనిపించవో అప్పటి వరకు నేను దు:ఆలు స్వీకరించ బడినాయన తక్కువగా విశ్వసించుతాను. భక్తుడు చాలా నిస్సహాయుడు, దీనుడు. అందుకే దేవుని అనుగ్రహంపైనే దృష్టిని కేంద్రీకరించవలెను."

(మల్ఫూజాత్ సంపుటి 3 పుట 317-319 ఎడిషన్ 1985 లండన్)

మరల వారు అల్లాహ్ హక్కులను గూర్చి, అతని దాసుల హక్కులను గూర్చి ఇస్లాం భోధనలకు అనుకూలంగా మనకు మార్గదర్శనం చూపిరి. మరియు వారు తన ప్రియమైన నాయకుడు హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సంప్రదాయము నుండి నేర్చుకొని తమ ఉదాహరణను నెలకొల్పుతు ఇలా తెల్పిరి: అల్లాహ్ తాలా యొక్క హక్కులలో అన్నింటిని మించిన హక్కు అతనిని ఆరాధించడం. ఈ ఆరాధనలు మన స్వార్ధ కోరికలను దృష్టిలో ఉంచుకొని చేయకూడదు. ఒక వేళ స్వర్గం, నరకం లేకున్నను మనము అతనిని ఆరాధించవలెను. మరియు సృష్టి కర్తతో ప్రాణకోటికి ఉండవలసిన ప్రేమలో ఎలాంటి భేదభావాలు ఉండకూడదు. అందువలనే ధార్మిక వ్యతిరేకులలో పేరుగాంచిన వారు మీరు కేవలం స్వార్ధంతోనే ఆరాధనలు చేయుచున్నారని అభ్యంతారాలు వ్యక్తం చేయుచున్నారు. అందువలనే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపిరి: కేవలం ప్రేమాభిమానాల వలనే మనము అల్లాహ్ తాలాను ఆరాధించవలెను. అతని హక్కును నెరవేర్చుటలో స్వర్గం మరియు నరకం గూర్చిన ఆలోచనలు ఉండకూడదు. దేవుని పై గల అభిమానంను మన మన ఆరాధనల ద్వారనే చూపించవలెను.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరల ఇలా తెల్పిరి, ఎప్పటి వరకు మనము శత్రువుల కొరకు దు:ఆ చేయమో అప్పటి వరకు మన హృదయం పూర్తిగా పరిశుద్ధము కాదు. "ఉద్ ఊని అస్తజిబులకుమ్" లో అల్లాహ్ తాలా శత్రువుల కొరకు దు:ఆ చేసినచో స్వీకరించను అని ఎలాంటి హద్దులను నిర్ణయించలేదు. శత్రువుల కొరకు దు:ఆ చేయుట కూడ నా ధర్మము. ఇది కూడ సల్లల్లాహు అలైహి వసల్లం సాంప్రదాయమే, హజ్రత్ ఉమర్ (ర) ఈ సాంప్రదాయం వలనే ఇస్లాంను స్వీకరించినారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి (ర) కొరకు అధికంగా దు:ఆలు చేసేవారు. అందువలనే లోభితనంతో స్వయముగా శత్రుత్వంను పెంచుకొనరాదు. మరియు నష్టమును కొనితెచ్చు కోకూడదు. కృతజ్ఞత గల విషయం ఏమిటనగా, ఒక్కొక్కరి కొరకు రెండు నుండి మూడు మార్లు దు:ఆ చేయని నా శత్రువులు ఎవ్వరు కూడ నాకు కనిపించడం లేదు. (అనగా నా ఒక్కొక్క శత్రువు కొరకు రెండు, మూడు మార్లు దు:ఆ చేసినాను) ఎవ్వరు కూడ లేరు, నేను కూడ మీ నుండి దీనినే కోరుకుంటున్నాను. ఎవరైతే ఉద్దేశపూర్వకంగా ఇతరులకు నష్టాన్ని కల్గించెదరో, అనవసర లోభితనం వలన శత్రుత్వంను పెంచుకొందురో అలాంటి వారితో వాస్తవానికి అల్లాహ్ తాలా అదే విధముగా అసహనాన్ని వ్యక్తపర్చును, ఏవిధముగానైతే వారు ఇతరులతో కలుసుకోవడాన్ని ఇష్టపడరో. ఒకచోట అతడు కలపాలని చూడడు, మరోచోట అతడు విడదీయాలని చూడడు. అనగా మానవజాతిని విడదీయడం, అతనికి సాటిగా ఇతరులను కలపడం. మానవ జాతి పరస్పరం విరోధించుకోవడం, తగువు లాడుకోవడం, అల్లరులు సృష్టించడం, ఒకరి మొఖం ఒక వైపు, ఇతరుల మొఖం రెండవ వైపు తిప్పుకోవడంను అల్లాహ్ తాలా కోరుకొనడు. దీనినే ఫసల్ అందురు. మరియు తనతో ఇతరులను సాటిగా భావించడం, అతనికి సమానంగా భావించడం, అతనితో పోల్చడంను అల్లాహ్ తాలా ఏ మాత్రం ఇష్టపడడు. దీనినే వసల్ అందురు. మానవులు విడిపోకూడదని, పరస్పరం కలసి మెలసి, ప్రేమాభిమానలతో, ఐక్యమత్యంగా ఉండాలని, అందరు సమానమే అని భావించాలని అల్లాహ్ కోరుకుంటున్నాడు. తనను గూర్చి అల్లాహ్ తాలా తానే ఏకేశ్వరుడినని, తనతో ఇతరులను పోల్చకూడదని కోరుకుంటున్నాడు. మరల వారు (అ) ఇలా తెల్పిరి: వ్యతిరేకులను గూర్చి దు:ఆ చేయవలెననే భావం ఇందులోనే గలదు. దీనితో హృదయం పరిశుద్ధమవుతుంది. హృదయం విశాలవంత మవుతుంది. ధైర్యం కూడ చేకూరుతుంది. ఎప్పటి వరకైతే మన జమాఅత్ సభ్యులు ఈ విధానాన్ని అలవర్చుకొనరో అప్పటి వరకు మనకు ఇతరులకు మధ్య ఎలాంటి వ్యత్యాసం ఉండదు. నేను కోరుకొనునది ఏమిటనగా, ఒక వ్యక్తి ధార్మిక మార్గంలో ఒకరితో స్నేహం చేసినప్పుడు

EDITOR
SYED RASOOL NIYAZ
SUB EDITOR: MOHAMMAD AKBAR
Mobile. :(+91) 9948692101
e-mail :badartel001@gmail.com
website:www.akhbarbadarqadian.in
:www.alislam.org

Title Code: PUNTEL00001
The Weekly BADAR Qadian బదర్ వార పత్రిక ఖాదియాన్
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516
Vol.1. Thursday 02 June 2016 Issue No.13

MANAGER
NAWAB AHMAD
Mobile. : (+91) 94170-20616
Tel : (+91)-1872-224757
e-mail :managerbadrqnd@gmail.com
ANNUAL SUBSCRIPTION:Rs.300/-

అతని బంధువులలో ఎవరైన పేదవారైనను వారి పట్ల కూడ ప్రేమగా, సున్నితంగా వ్యవహరించవలెను. వారిని ఆధరించవలెను.

“బదాం రాబ నేకాం బఖ్‌షంద్ కరీం”

అనగా ఎందుకనగా దేవుని ఘనత ఏమిటనగా చెడ్డవారిని కూడ మంచివారితో అల్లాహ్ తాలా క్షమించును. కావున నాతో అనుబంధమును ఏర్పర్చుకున్న మీరు కూడ క్రింద పేర్కొనిన సమాజం వలే మారవలెను. “ఫిన్నహుమ్ ఖౌమున్ లా యష్ఖీ జలీసుహుమ్” అనగా వారి సమాజం ఎలా ఉండుననగా వారితో స్నేహం చేయువారు ఎవ్వరు కూడ చెడిపోరు. ఈ సారంశమునే, ఈ విద్యనే “తఖల్లఖూ బిఅఖ్లాఖిల్లాహ్” లో పేర్కొనడం జరిగినది.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు స్వచ్ఛమైన ఇస్లామీయ బోధనలను, హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఆదర్శప్రాయమైన జీవితంననుసరించి మనముందుకు తెచ్చిన వైభవోపేతమైన సంపధలోని కొన్ని విషయాలను నేను మీ ముందు వివరించాను. దీని ద్వారా కేవలం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు ఒక్కరే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారిని, పవిత్ర ఖుర్ఆన్ బోధనలను అనుసరించుచూ మరియు ఆచరించుచూ హక్కును నెరవేర్చినట్లు బహిర్గతమవుతుంది. కేవలం ఖత్మె నబువ్వత్ నినాదంనే నినదించడం కాకుండా వారి (అ) ప్రతి మాట, ప్రతి పని వారి ప్రియతమ నాయకుడి అనుసరణలోనే సాగినది. అంతేగాకా ఈ బోధనలనే, ఈ శాసనాలనే సుస్థిర పర్చుటకు వారు తపన చెందేవారు, తద్వారా ప్రపంచ జనులకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారిపై అవతరించిన ఈ అంధమైన బోధనలే అసలైన విముక్తికి మార్గమని తెలుయును. అదే విధముగా వారి(అ)ని విశ్వసించిన వారందరకి ఈ బోధనలకు అనుగుణంగా ఆచరించవలెనని వారు ఉపదేశించిరి, మార్గ దర్శనం చేసిరి.

అల్లాహ్ తాలా మనకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి జమాఅత్‌లో చేరిన హక్కును నెరవేర్చు భాగ్యమును ప్రసాధించుగాకా! ఎచటనైతే పవిత్ర ఖుర్ఆన్, సున్నతుల ప్రకారం ఆచరించుటకు అవకాశం కల్పించునో, అచటనే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి స్థాయిని, వైభవాన్ని సరైన రీతిలో అర్థం చేసుకొను అవకాశంను కల్పించుగాకా! మరియు ఇస్లాం యొక్క అసలైన రూపంను మనము ప్రపంచమునకు చూపు 5వారమగుము గాకా! (ఆమీన్)

## శుభప్రదమైన రమజాన్‌తో తహరీకె జదీద్‌నకు గల లోతైన అనుబంధము

తహ్‌రీకె జదీద్ స్థాపకులు హజ్రత్ మసీహ్ ద్వితీయ ఖలీఫా (రజి), శుభప్రదమైన రమజాన్ మాసముతో తహ్‌రీకె జదీద్‌నకు గల లోతైన అనుబంధమును వివరించుచూ ఇట్లు ప్రస్తావించిరి

“మీరు రమజాన్ ద్వారా ప్రయోజనము కోరుచున్నచో తహ్‌రీకె జదీద్‌ను అనుసరించుము. **సాధారణ జీవితము గడుపుట, శ్రమించుట, త్యాగమును అలవర్చుకొనుటయే తహ్‌రీకె జదీద్.** మీకు ఈ పాఠము నేర్పుటకే రమజాన్ వస్తూ వుంటుంది. కనుక ఏ ఉద్దేశముకై రమజాన్ వచ్చినదో ఆ ఉద్దేశమును పొందుటకు కృషి చేయుము. తన రమజాన్ తహ్‌రీకె జదీద్‌ను తలపించే విధముగా, తన తహ్‌రీకె జదీద్ రమజాన్‌ను తలపించే విధముగా ప్రతి ఒక్కరు ప్రయత్నించవలెను. రమజాన్ మన అహంను చంపవలెను. తహ్‌రీకె జదీద్ మన ఆత్మకు నూతనోత్తేజాన్ని కలిగించవలెను. రమజాన్‌తో లబ్ధిపొందమని మీతో నేను అను ఉద్దేశమేమనగా మీరు తహ్‌రీకె జదీద్ ఉద్దేశాలను, లక్ష్యాలను రమజాన్ కోణంలో అర్థం చేసుకొనుము. తహ్‌రీకె జదీద్ వైపు దృష్టి మళ్ళించమని నేను మీకు చెప్పడమనగా రమజాన్ స్థితిగతులను తమలో అలవర్చుకొనుమని అర్థము. నిజమైన, వరుస త్యాగమును అలవర్చుకొనుము. **స్వచ్ఛమైన త్యాగము చేయనిదే గడిచిన రమజాన్ వాస్తవానికి రమజాన్ కాదు. ఆత్మకు నూతనోత్తేజాన్ని కలిగించకుండా గడిచినది తహ్‌రీకె జదీద్ కాదు.**”

(జుమా ప్రసంగము: దివి 4 నవంబరు 1938)

ఈ విషయము గురించి 11 నవంబరు 1938 తేదీన ప్రసంగించిన ఖుత్బా చివరలో తహ్‌రీకె జదీద్ చందాదారుల కొరకు ప్రత్యేక దుఆలకు పిలుపునిచ్చుచు ఇట్లు తెలిపిరి.

“రమజాన్ మాసములో రానున్న తుది పక్షము రోజులను గత తహ్‌రీకె జదీద్ త్యాగాలకు కృతజ్ఞతలు తెలుపటకు, భవిష్యత్తులో శక్తి లభించుటకు వినియోగించుము. గతములో త్యాగము సమర్పించు అనుగ్రహము పొందిన వారు అల్లాహ్‌కు కృతజ్ఞతలు తెలుపవలెను. దుఆ చేయు ప్రతి వ్యక్తి త్యాగము చేసిన ప్రతి ఒక్కరి కొరకు దుఆ చేయవలెను. ధర్మ వైభవము, జమాఅతు అభివృద్ధికై తాను సమర్పించిన త్యాగము వలన అల్లాహ్ అతని పై అనుగ్రహములు, వరములు కురిపించుగాకా! ఎంతటి ప్రేమ, స్వచ్ఛతతో అతడు అల్లాహ్ మార్గములో త్యాగము చేసినాడో అదే స్థాయిలో అతనికి అల్లాహ్ ప్రేమ, శుభములు కలుగుగాక!”

(అల్‌ఫజల్: 15 నవంబరు 1938, పేజి 4)

దిన పత్రిక అల్‌ఫజల్ 29 నవంబర్ 1938 ప్రకటన ప్రకారము అహ్మదియ్య సంస్థ నిష్ఠాపరులైన సభ్యులు రమజాన్ మాసపు 15 రోజులలోనే తమ వాగ్దానము మేరకు తహ్‌రీకె జదీద్ చందాను 100% అందించి అల్లాహ్ అనుగ్రహ, శుభములను పొందుటకు ప్రయత్నించు ఆచారము కొనసాగుచున్నది. అల్లాహ్ దయ వలన మనము మన జీవితములో మరొకసారి ఆకాశపు ఏనలేని అనుగ్రహములు, శుభములు గల రమజాన్ మాసములో అడుగు పెట్టబోవుచున్నాము. కావున తహ్‌రీకె జదీద్ సహాయకులు జమాఅతు గత గొప్ప సాంప్రదాయమును కొనసాగించుచు *20 రమజాన్ అనగా 27 జూన్ వరకు తాము వ్రాయించిన చందాలను పూర్తిగా అందించి హజ్రత్ అమీరుల్ ముమినీన్ గారి ఆమోదిత దుఆల నుండి కూడ పెద్ద భాగము పొందగలరు.* అల్లాహ్ మనందరికి ఈ అమూల్యమైన అనుగ్రహము ప్రసాదించుగాకా!ఆమీన్

గౌ॥ జిల్లా/స్థానిక అమీర్లు, అధ్యక్షులు/తహ్‌రీకె జదీద్ కార్యదర్శులు, ముబల్లిఘ్ ఇంచార్జి గార్లను కోరునది ఏమనగా! దయచేసి తమ తమ జమాఅతులలో వంద శాతం చందా చెల్లించిన వారి జాబితాలను 27 జూన్ 2016 లోపు పోస్టు ద్వారా, 3 జూలై 2016 వరకు ఫ్యాక్స్ లేదా ఇ-మెయిల్ ద్వారా వకాలతె మాల్ తహ్‌రీకె జదీద్ ఖాదియాన్‌నకు పంపగలరు. ఇటుల అన్ని జమాఅత్‌లను కలిపి ఒకే జాబితా 29 రమజాన్ సామూహిక దుఆ కొరకు సయ్యద్నా హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తాలా గారికి పంపబడును. జజాకుముల్లాహ్.

గౌ॥ అమీర్/ సదర్ / ముబల్లిఘ్ ఇంచార్జి గార్లకు ఈ సర్కులర్ పంపుచూ ముఖ్యమైన ఈ పిలుపును 17,24 జూన్, 1 జూలై 2016 జుమా (రెండవ) ఖుత్బాలో వినిపించగలరని మనవి.

ఇట్లు

**వకీలుల్ మాల్ తహ్‌రీకె జదీద్ ఖాదియాన్.**

ప్రొ॥ ముహమ్మద్ సలీమ్
9949356387
9949146660
Love for All Hatred for None

మస్రూర్ హోటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ
అన్ని కంపెనీల సెల్ రిచార్జ్‌లు చేయబడును.

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar, at Fazle-Umar Printing Press Qadian, Harchowal Road, Qadian
Distt: Gurdaspur-143516, Punjab, India. And published at office of the Weekly Badar Moh-Ahmadiyya, Harchowal Road P.o:Qadian Distt:Gsp-143516, Punjab.India.Editor: Syed Rasool Niyaz